క్లుప్తంగా

మున్నూరుకాపు సంఘం కమిటీ ఎన్నిక

నర్సంపేట: పట్టణంలోని 18వ వార్డు మున్నూరుకాపు సంఘం కమిటీని జిల్లా అధ్యక్షుడు దామరశెట్టి ఉత్తరయ్య, నియోజకవర్గ కన్వీనర్ నాగిశెట్టి ప్రసాద్ ఆదేశాల మేరకు శుక్రవారం మునిసిపాలిటీ కో ఆర్డినేటర్ నూకల కృష్ణమూర్తి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అపరాదపు కుమారస్వామి, ఉపాధ్యక్షులు సకినాల రవి, చింతకింది రాజు, ప్రధాన కార్యదర్శి కొప్పుల కుమారస్వామి, జాయింట్ సెక్రటరీ గాండ్ల రాజు, అలువాల రమేష్, సెక్రటరీలు అపరాదపు సంపత్, అపరాదపు పెద్ద రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఆకుల నరేందర్, పసునూరి వెంకటేశ్వర్లుతో పాటు నలుగురు కార్యవర్గ సభ్యులును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బత్తిని రాజేందర్, సాంబయ్య, మండల అధ్యక్షుడు వేల్పుల సాంబయ్య, పట్టణ అధ్యక్షుడు నాడం నగేష్, పాల్గొన్నారు.

ఆశాలపల్లిలో...

సంగెం: మండలంలోని ఆశాలపల్లి గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు గాదె మురళి, కులపెద్ద సోల సూరయ్య తెలిపారు. శుక్రవారం గ్రామ సంఘం సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడుగా దండు రాజు, ఉపాధ్యక్షుడుగా నాసం రాజు, ప్రధాన కార్యదర్శిగా బోనాల గోపాల్‌లను ఎన్నుకున్నారు. బోనాల చిన్నరాజు, బోరిగం నర్సింగ, ఎల్లయ్య, ప్రభాకర్, చంద్రశేఖర్, రమేష్, ప్రవీణ్, నాగరాజు, సాయి పాల్గొన్నారు.

మోకాళ్ల మొక్కులు..

గీసుకొండ: స్థానిక లక్ష్మీనర్సింహస్వామి జాతర సందర్భంగా ఓ భక్తుడు మోకాళ్లపై స్వామిని దర్శించుకున్నాడు. జాతర సందర్భంగా 400 అడుగుల ఎత్తులో ఉన్న గుట్టపై ఏకంగా 350 మెట్లను 16వ డివిజన్ ధర్మారంకు చెందిన ఆకుల మనోజ్ మోకాళ్లపై ఎక్కి స్వామి వారిని దర్శించుకుని తన భక్తి భావాన్ని చాటుకున్నాడు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట: మండలంలోని గొల్లబామ తండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఆంగోతు పూల్య అనారోగ్యంతో మృతి చెందాడు. పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్, సదయ్య, సర్పంచ్‌లు రమేష్, అమిరోద్దీన్, సంపత్, శ్రావణ్, హరీష్ ఉన్నారు.

జాతీయ మహాసభను జయప్రదం చేయండి

సంగెం: బెంగుళూర్‌లో ఈ నెల11న జరిగే ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కుంటపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇప్పటికి స్పష్టత ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. గ్రామ నూతన కమిటీ అధ్యక్షుడుగా చేతరాశి ప్రశాంత్, అధికార ప్రతినిధి చిర్ర గణేష్, ఉపాధ్యక్షుడు పుల్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి చిర్ర అన్వేష్, కార్యదర్శి సురేష్, ప్రచార కార్యదర్శి మైదం వినోద్‌తో పాటు సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

ఖానాపురం : బీఆర్ఎస్‌తోనే దేశంతో పాటు రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాగంపేటకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త రాదారపు అశోక్ ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, ఎంపీపీ ప్రకాశ్‌రావు, సర్పంచ్ ఐలయ్య, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

ఖానాపురం : ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మన ఊరుమన బడి అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంఈఓ రత్నమాల సూచించారు. మండల కేంద్రంతో పాటు పలు పాఠశాలల్లో పనులను శుక్రవారం ఆమె పరిశీలించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలన్నారు. పనులు ప్రారంభించని పాఠశాలల్లో వెంటనే ప్రారంభించాని సూచించారు.

వెంటాడుతున్న విషాదం

- జేఎల్ఎం మధు మృతితో శనిగరంలో మిన్నంటిన రోదనలు

నల్లబెల్లి: మండలంలోని శనిగరం గ్రా మానికి చెందిన ఆవునూరి సుగుణ కు టుంబంలో విషాదం వెంటాడుతోంది. కాజీపేటలో జేఎల్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న కుమారుడు మధు(27) విద్యుత్ స్తంభంపై నుంచి కిందపడి హనుమకొండలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. కాగా గతంలో సుగుణ భర్త రవి గుండెపోటుతో మృతి చెందగా.. ఇప్పుడు కుమారుడు ఇలా మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. మధు కులాంతర వివాహం చేసుకున్నాడు. మృతుడి భార్య ప్రస్తుతం తొమ్మిది నెలల గర్భవతి. మధు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

జాతర ఏర్పాట్లు బాగుండాలి

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



గుడి ప్రాంతంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మంత్రి దయాకర్‌రావు. పక్కన ఎమ్మెల్యే అరూరి

పర్వతగిరి: పర్వతాల శివాలయం జాతరకు వచ్చే భక్తుల కోసం ఏర్పాట్లు బాగా చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో కాకతీయుల కాలంలో నిర్మించిన పర్వతాల శివాలయ పునఃప్రతిష్ఠాపన ఈనెల 26, 27, 28 తేదీల్లో వైభవంగా నిర్వహించనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి.. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్, సంబంధిత జిల్లా శాఖల అధికారులతో శివాలయం వద్ద సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దాదాపు రూ.15కోట్లు ఖర్చు చేసి ఆలయ పునఃప్రతిష్ఠాపన చేస్తున్నామని, చుట్టుపక్కల గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఇంటి నుంచి తెచ్చిన జలాలతో శివుడికి అభిషేకం చేయాలని కోరారు. రిజర్వాయర్‌లో భక్తులకు ఆహ్లాదం కోసం బోటింగ్ ఏర్పాటు చేయాలని టూరిజం శాఖ అధికారులను ఆదేశించారు. మూడు రోజులపాటు భక్తులు రానున్న నేపథ్యంలో వారి ఆరోగ్య రక్షణకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, శివాలయం జాతరకు వచ్చే భక్తులకు పర్వతగిరి నుంచి గుట్ట వరకు బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తి భావం పెంపొందించే విధంగా ప్రత్యేకంగా పాటలు రాయించి విడుదల చేశామన్నారు. జాతర సందర్భంగా గాయకులు సునీత, మంగ్లీ, మధుప్రియలను రప్పించే ప్రయత్నం చేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో శివాలయం వ్యవస్థాపకుడు ఎర్రబెల్లి రామ్మోహన్‌రావు, ఎంపీపీ లూనావత్ కమలపంతులు, జెడ్పీటీసీ భానోతు సింగ్‌లాల్, సర్పంచ్ చింతపట్ల మాలతిసోమేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌గౌడ్, మాజీ ఎంపీపీ రజిత, మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, ఎంపీటీసీ మాడుగుల రాజు, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగుకుమార్, ఉపసర్పంచ్ రంగు జనార్దన్ గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ఏకాంతంగౌడ్, రైతు కో ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు తీర్చేందుకు ముందుంటా



లింబానాయక్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

రాయపర్తి: అధైర్యపడవద్దు అని ప్రజల కష్టాలను తీర్చేందుకు ముందుంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని గణేష్‌కుంట తండాలో మల్లంపల్లి ఎంపీటీసీ వసంత తండ్రి మూనావత్ లింబానాయక్ మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వాంకుడోతు తండాకు చెందిన భిక్షపతి అనారోగ్యంతో బాధపడుతుండగా తనకు మంజూరైన రూ.25వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఆయన వెంట ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, బిల్లా సుధీర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, పూస మధు, పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రాంచందర్, నవల, సర్పంచ్ సుజాతనర్సింహానాయక్, రాజబాబు, రాజబాబు, అష్రఫ్‌పాషా పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను విజయవంతం చేయాలి



వర్ధన్నపేట : రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని ఎంపీపీ అన్నమనేని అప్పారావు అన్నారు. కార్యక్రమ నిర్వహణపై శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశపు హాల్‌లో మండల ప్రత్యేకాధికారి, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, వైద్యాధికారి వెంకటేశ్, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, ఎంపీఓ ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించేందుకు అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అవసరమైన వారికి కంటి పరీక్షలు చేయించి శస్త్రచికిత్సలు అవసరమైన వారిని గుర్తించి వారిని ఆస్పత్రులకు పంపించే ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు.

ప్రమాదాల నివారణకు అవగాహన అవసరం



గ్యాస్ ప్రమాద నివారణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఖానాపురం : గ్యాస్ ప్రమాదాల నివారణకు విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన అవసరమని నర్సంపేట అగ్నిమాపక అధికారి జైపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ దామెర రాజేందర్ అన్నారు. మండలంలోని బుధరావుపేట మోడల్‌స్కూల్‌లో శుక్రవారం అగ్నిప్రమాదాలు, పాము, తేలు కాటు, ఫిట్స్ వంటి అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంట్లో గ్యాస్ లీకేజీ అయితే వెంటనే తడిబట్టతో సిలిండర్‌పై కప్పాలన్నారు. దీంతో మంటలు ఆరిపోయి ప్రమాదాన్ని నివారించవచ్చు. ఇంట్లో విద్యుదాఘాతాలతో ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కేడెట్ల ర్యాలీ

నర్సంపేట : దేశ శాంతి సౌభ్రాతృత్వం కోసం పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఎన్‌సీసీ కేడెట్లు త్రివర్ణ పతాకాన్ని చేతబూని పట్టణంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించినట్లు ఆర్మీ డ్రిల్ ఇన్‌స్ట్రక్టర్ గుండెపోగు ప్రేంచంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న సరిహద్దుల్లో భారత సైన్యం నిరంతరం పహారా కాస్తూ దేశాన్ని రక్షిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.కుమారస్వామి, వైస్ ప్రిన్సిపాల్ సమ్మునాయక్, శ్రీధర్‌రావు, సూపరింటెండెంట్ జన్ను ప్రమోద్‌కుమార్, రమేష్, శత్రునాయక్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న రోటరీక్లబ్ ప్రతినిధులు

రాయపర్తి: విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని కొండూరు ప్రభుత్వ పాఠశాలలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో 60 మంది పది విద్యార్థులకు సుమారు రూ.20వేల విలువచేసే పుస్తకాలను అందించినట్లు తెలిపారు. రోటరీక్లబ్ పూర్వ అధ్యక్షుడు బ్రహ్మదేవర ఆనందరావు, జయలక్ష్మి కుటుంబ సభ్యులు ఫణీంద్ర, అమూల్య, యతీంద్ర, అలేఖ్యలు ఆమెరికాలో స్థిరపడి స్వదేశానికి తిరిగివచ్చిన సందర్భంగా విద్యార్థులకు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్ర సరిత,రవీందర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ ప్రవీణ్‌రెడ్డి, రోటరీక్లబ్ అధ్యక్షుడు దీకొండ నర్సింహారావు, కుమారస్వామి, మామిడాల రమేష్‌బాబు, సత్యం, రాంరెడ్డి, మణిమాల, సుమలత, వీరకుమార్, సత్యనారాయణ, నాగరాజు, మమత, శోభారాణి, పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి



మహిళలు వేసిన రంగవల్లులు

వర్ధన్నపేట: సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా సంక్రాంతి పండుగ అని ఈ ఆచారాలను, సంప్రదాయాలను భావితరాలకు అందజేయాలని ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి అన్నారు. అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రెండు రోజుల నుంచి మండలంలోని చెన్నారం, ఉప్పరపల్లి, ఇల్లంద తదితర గ్రామాల్లో మహిళలకు పలు ఆటలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి ఏజీఎఫ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఇల్లందలో వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ కొడగాని రాజేష్‌ఖన్నా, సర్పంచ్‌లు సుంకరి సాంబయ్య, ఆరెల్లి శ్రవంతి అంజన్‌రావు, పొనుగోటి భాస్కర్‌రావు, ఇల్లంద ఉపసర్పంచ్ మడ్డి రాజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, ఏరుకొండ వేణుగోపాల్, సీసీ గోలి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచానికి చాటి చెప్పాలి

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్పి వాటి గొప్పతనాన్ని వివరించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ విశిష్టతను వైభవాన్ని తెలిపే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించడంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆల్ఫోర్స్ హైస్కూల్‌లో ప్రాంగణంలో శ్రీరాజరాజేశ్వరి విగ్రహానికి పూలమాల వేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పల్లెల్లో బేధభావాలను పక్కన పెట్టి ప్రేమ ఆప్యాయతలను పంచుకుంటూ అరమరికలు లేకుండా మధురానుభూతిని పంచుకుంటారన్నారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పలు రకాల వేషధారణలతో ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వంలోనే దళితులకు సముచితస్థానం



ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ

సంగెం : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ ప్రభుత్వంలోనే దళితులకు సముచితమైన స్థానం దక్కిందని జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గవిచర్లలో జెడ్పీ నిధులు రూ.4లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు ప్రహరీ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దళితబంధును అమలు చేస్తూ దళితుల ఆత్మగౌరవాన్ని పెంపొందించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దొనికెల రమశ్రీనివాస్, ఎంపీటీసీ గూడ సంపత్‌రెడ్డి, ఉపసర్పంచ్ చెన్నూరి యాకయ్య, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరేళ్ల క్రితం నిర్మించిన సీసీ రోడ్డుకు టెండర్లు



మాట్లాడుతున్న వేముల సాంబయ్యగౌడ్

నర్సంపేట : పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆరేళ్ల క్రితం నిర్మించిన సీసీ రోడ్డుకు మునిసిపాలిటీ సాధారణ నిధుల నుంచి రూ.11,90,618 దుర్వినియోగం చేయడానికి స్థానిక మునిసిపాలిటీ చైర్‌పర్సన్, కమిషనర్, ఏఈలు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ ఆరోపించారు. పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం సందర్శించి గతంలో నిర్మించిన సీసీ రోడ్డును కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లతో పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ గతంలో సీసీతో పూర్తి స్థాయి రోడ్డు పాత్‌వే నిర్మాణం జరిగిందని, అట్టి నిర్మాణా నికి సంబంధించిన బిల్లులను సమకూర్చుకోవడానికి కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించడానికి మునిసిపాలిటీ చైర్‌పర్సన్, కమిషనర్, ఏఈలు కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై మెజారిటీ సభ్యులు ఉన్నామని అహంకా రంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు సభలో ఆమోదం తెలు పుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని దుయ్యబట్టారు. అభివృద్ధి చెందాల్సిన ప్రాంతాలకు నిధులు కేటాయించకుండా అధికార బీఆర్ఎస్‌కు కౌన్సిలర్లకు రూ.5 లక్షలు కేటాయించి, కాంగ్రెస్ కౌన్సిలర్ల వార్డులకు కేవలం రూ.1.50లక్షలు, రూ.2లక్షలు మాత్రమే కేటాయిస్తున్నారన్నారు. మునిసిపాలిటీ ఏఈకి టెండరు రద్దు చేయాలని చెప్పామన్నారు. తక్షణమే పోలీస్‌స్టేషన్ ఆవరణలో నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధించి జరిగిన టెండర్లను రద్దుపరిచి ఆ నిధులను తక్కువ నిధులు కేటాయించిన వార్డులకు మరిన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, పెండెం లక్ష్మిరామానంద్, ఓర్సు అంజలిఅశోక్, వినోదసాంబయ్యలు పాల్గొన్నారు.

ఫోన్ ట్యాప్ చేసిన ప్రభుత్వాలపై విచారణ చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్

నర్సంపేట: బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫోన్ ట్యాప్ చేసిన ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించి వెంటనే వారిని అరెస్టు చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్ డిమాండ్ చేశారు. పట్టణంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కులు, స్వేచ్ఛను సమానత్వాన్ని రూపుమాపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆగడాలను అరికట్టాలన్నారు. తప్పెట్ల విజయ్‌కుమార్, బీఎస్పీ పార్టీ నాయకులు కొమ్ముక అఖిల్, ఓరుగంటి పవన్, మిన్ను, అజయ్, భరత్, శశిలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి అధికారులు సహకరించాలి



మాట్లాడుతున్న సర్పంచ్ యమునారెడ్డి

నెక్కొండ: గ్రామాభివృద్ధికి సంబంధిత అధికారులు సహకరించాలని మేజర్ గ్రామ సర్పంచ్ సొంటిరెడ్డి యమునారెడ్డి అన్నారు. జీపీ కార్యాలయంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైల్వే స్టేషన్ నుంచి వట్టివాగు వరకు నిర్మించిన బీటీ రోడ్డుకు ఇరువైపులా సైడ్ కాల్వల నిర్మాణానికి రూ. 1. 20 కోట్ల ఖర్చవుతుందని అంచనా వేసి, ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. అప్పల్‌రావుపేట, రాజీవ్‌నగర్ కాలనీవాసులకు మిషన్ భగీరథ నీరు అందించుటకు వాటర్ ట్యాంక్‌ను వినియోగంలోకి తీసుకొస్తామని చెప్పారు. గ్రామంలో అక్రమ విద్యుత్ కనెక్షన్లు హద్దు అదుపు లేకుండా ఇస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. అక్రమ కనెక్షన్లను, హైస్కూల్ సెంటర్‌లోని గుమ్చీలు తొలగించాలని తీర్మానం చేశామన్నారు. ఏఈఓ వసంత మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో వెదజల్లే, డ్రమ్ సీడర్ పద్ధతుల ద్వారా వరి పంటను సాగు చేయాలన్నారు. రైతు మృతి చెందితే జాప్యం చేయకుండా మూడు, నాలుగు రోజుల వ్యవధిలో తమ దృష్టికి తీసుకవచ్చి రైతుబీమా పొందేలా చూడాలని సర్పంచ్ సూచించారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ను తొలగించాలి

నెక్కొండ ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు పాల్పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ రాపాక వీరభద్రంను వెంటనే తొలగించాలని 1వ వార్డు సభ్యురాలు ఈదునూరి మాలతి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె తన వార్డు సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాజీనామాను గ్రామ కార్యదర్శి సదానందంకు అందించారు. ఉపాధి పనుల్లో అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టి, జీపీ పాలకవర్గం తీర్మానం చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే రాజీనామాను ఆమోదించాలన్నారు. సమావేశంలో అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ కోఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కళాశాలలో రక్తదాన శిబిరం



గీసుకొండ : మండలంలోని కొనాయమాకుల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మొత్త 75 యూనిట్ల రక్తాన్ని విద్యార్థులు ఇవ్వగా ఎంజీఎం బ్లడ్ బ్యాంకుకు అప్పగించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నర్సంపేట రూరల్ : మండలంలోని ముగ్దుంపురం గ్రామానికి చెందిన చీకటి మల్లయ్య ఇటీవల మృతిచెందగా ఆయన కుమారుడు చీకటి ప్రభాకర్ భాగ్యమ్మ దంపతుల పాఠశాల స్నేహితులు శుక్రవారం క్వింటా బియ్యాన్ని అందించారు. అనంతరం మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

చెన్నారావుపేట: నర్సరీ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడీఓ కూచన ప్రకాష్ హెచ్చరించారు. మండలంలోని పదహారుచింతల్ తండాలో నర్సరీ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలస్యం చేయకుండా కన్వర్షన్ మొక్కల బ్యాగులు నింపుడు పూర్తి చేయాలన్నారు. జూన్‌లో హరితహారానికి మొక్కలు పెరిగేలా సర్పంచులు, కార్యదర్శులు కృషి చేయాలన్నారు. ఇళ్లల్లో పెంచే మొక్కలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

పాము మృతితో కరెంటు ట్రిప్.. పనిచేయని మోటార్లు

నల్లబెల్లి: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పైకి పాము వెళ్లడంతో విద్యుదాఘాతానికి గురై మృతి చెందగా కరెంటు ట్రిప్ అయిన ఘటన కొండాపూర్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామశివారులోని బోయిని రాజుకుమార్ వ్యవసాయ బావి సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్‌పైకి పాము వెళ్లగా విద్యుత్ వైరు తగలడంతో షాక్‌కు గురై మృతి చెందింది. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడంతో వ్యవసాయ మోటర్లు పనిచేయడం లేదు. దీంతో రైతులు ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు చేరుకుని పరిశీలించారు. అధికారులకు సమాచారం ఇచ్చారు.

పీహెచ్‌సీలో వైద్యుల బాధ్యతల స్వీకరణ

ఖానాపురం : స్థానిక పీహెచ్‌సీలో ఇరువురు వైద్యులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన డాక్టర్ మల్యాల అరుణ్‌కుమార్ అలంకానిపేటకు బదిలీ కాగా బాంజిపేటలో వైద్యుడిగా పని చేస్తున్న ఎ.భూపేష్ బదిలీపై ఇక్కడి రాగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మరో వైద్యురాలు జ్యోతి నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తామన్నారు.

గ్రంథ పఠనం అవసరం

దుగ్గొండి: ప్రతి వ్యక్తి రోజు దేవుడిని పూజించడంతో పాటు గ్రంథ పఠనం చేయాలని త్రైత సిద్ధాంత ప్రభోత సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఓంప్రకాష్ అన్నారు. పౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని చాపలబండలో ఆధ్మాత్మిక గ్రంథముల పఠనంపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఇంటింటికి గ్రంథాలయాను పరిచయం చేశారు. కార్యక్రమంలో విక్రమ్, ఆచారి, నిర్మల, శశిరేఖ, రోహిణి, తదితరులు పాల్గొన్నారు.

పల్లెప్రగతి పనులు కొనసాగించాలి

చెన్నారావుపేట : పల్లె ప్రగతి పనులను నిరంతరం కొనసాగించాలని ఏపీడీ వీరమల్ల సాయిచరణ్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధులను శుభ్రంగా ఉంచాలని, గ్రామాల్లో చెత్త పేరుకుపోకుండా డంపింగ్ యార్డ్‌కు తరలించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లోని కూలీలకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. పింఛన్‌దారుల ఏపీఓ పరమాత్మ మాట్లాడుతూ ప్రతినెలా సక్రమంగా పింఛన్లు అందేలా చూడాలన్నారు. వేలు ముద్ర పడని వారికి పంచాయతీ కార్యదర్శులు ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కూచన ప్రకాష్, ఏపీఓ అరుణ, ఈసీ కిషోర్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

కూలీలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే



ఎమ్మెల్యేకు సద్దన్నం తినిపిస్తున్న మహిళా రైతు

పర్వతగిరి : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని కూలీలను ఎమ్మెల్యే అరూరి రమేష్ అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రానికి చెందిన మహిళా రైతు కూలీలు శుక్రవారం నాట్లు వేసి మధ్యాహ్న భోజనం చేస్తుండగా పలు కార్యక్రమాల్లో పాల్గొని అటుగా వెళుతున్న ఎమ్మెల్యే వారి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. అదే సమయంలో మహిళా రైతు తను తినే భోజనాన్ని ఎమ్మెల్యే రమేష్‌కు ప్రేమగా తినిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఒక సామాన్య వ్యక్తిలా, కన్న కొడుకులా తమ వద్దకు వచ్చి ఆప్యాయంగా పలకరించడంతో మహిళా రైతు కూలీలు ఆనందం వ్యక్తం చేశారు.